keratam.in www.digital.keratam.in

కెరటం

శనివారం, 10 జూన్ 2023 08



## కేసీఆర్ చెప్పేవన్నీ మాయమాటలే..

3

## గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలి

- యాదవుల సంక్షేమం.. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- నియోజకవర్గంలో అర్హులైన అందరికీ గొర్రెల పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- రెండోవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

2



### ఎన్నికల స్టంట్‌లో భాగమే

## గొర్రెల పంపిణీ

- హడావిడి పంపిణీ వల్ల అనర్థాలు ఎక్కువ
- కమిషన్ ఎక్కువ వచ్చే చోట నుండి జీవాలను కొనుగోలు చేస్తున్న అధికారులు
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

2

# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్‌దే విజయం
- ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి
- సంక్షేమం అభివృద్ధి పై ఇంటింటా ప్రచారం నిర్వహించాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్‌దే విజయం ఖాయమని, ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, సంక్షేమం అభివృద్ధి పై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు, సుమారు 50 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. తొలిత నూతనంగా పట్టణంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ సీఎం కేసీఆర్‌పై మరింత భరోసా పెరిగిందని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. భవిష్యత్తులో దేశ్‌కి నేత సీఎం కేసిఆర్ కావడం ఖాయమని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ అభివృద్ధిలో సీఎం కేసీఆర్ గారి నేతృతంలో దూసుకుపోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. శ్రమించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ వంటి ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తెలియజేయాలని వారు సూచించారు.



### బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేసిన రేగా కాంతారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం నాడు కోయగూడెం గ్రామానికి చెందిన సున్నం శ్రావణ్ కుమార్ (30) సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి ఆయన కొన్ని రోజులు క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బీఆర్ఎస్ పార్టీ తరఫున మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కులు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు చెక్కు మంజూరు చేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలి

- యాదవుల సంక్షేమం.. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- నియోజకవర్గంలో అర్హులైన అందరికీ గొర్రెల పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- రెండోవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలని, యాదవుల సంక్షేమం.. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, నియోజకవర్గంలో అర్హులైన అందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ యాదవుల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి కోసం మేకలు, గొర్లు సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. యాదవుల సంక్షేమం కోసం ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసి వారి అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న యాదవ సోదరులందరూ ఆర్థికంగా బలోపేతం కావాలని రానున్న కాలంలో బంగారు తెలంగాణ నిర్మాణంలో తమ వంతు పాత్ర వారే పోషించే విధంగా తీర్చిదిద్దాలనేదే లక్ష్యంతోనే సీఎం కేసీఆర్ పథకాన్ని తీసుకువచ్చారు అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన అందరికీ గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# ఎన్నికల స్టంట్‌లో భాగమే గొర్రెల పంపిణీ

- హడావిడి పంపిణీ వల్ల అనర్థాలు ఎక్కువ
- కమిషన్ ఎక్కువ వచ్చే చోట నుండి జీవాలను కొనుగోలు చేస్తున్న అధికారులు
- 2018లో తొలి విడత చేపట్టి.. నేటి వరకు 2వ విడత అందని ద్రాక్షే
- వడ్డీలు తీర్చడం గొల్ల కురుమలకు తలకు మించిన భారంగా మారింది
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయినా కూడ అర్హులైన లబ్ధిదారులకు నిరాశ మిగిలిందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆవే ఆవేదన వ్యక్తం చేశారు. తొలి విడత పంపిణీ కార్యక్రమం 2018లో చేపట్టగా నేటి వరకు 2 విడత అర్హులకు అందరి ద్రాక్షలా మిగిలింది. రెండవ విడత గొర్రెల కోసం డీడీ తీసిన గొల్ల, కురుమలకు గొర్రెలు ఇప్పటికీ అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రాయితీపై అందించే గొర్రెలు ఎప్పుడు వస్తే తమ జీవితాలు బాగుపడతాయని వడ్డీకి తీసుకోచ్చి డిడిలు కట్టిన లబ్ధిదారులు ఇప్పుడు ప్రభుత్వం అందించే గొర్రెలు పెంచి పోషించి తెచ్చిన అప్పులు వాటికి అయిన వడ్డీలు తీర్చడం తలకు మించిన భారంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి విడతలో యూనిట్? ధర రూ.1.25 లక్షలు కాగా, పెరిగిన ధరలతో ప్రస్తుతం యూనిట్? ధరను ప్రభుత్వం రూ.1.75లక్షలకు పెంచింది. దాదాపు 4 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ప్రభుత్వానికి డీడీ చెల్లించి ఎదురు చూస్తున్నారు. లబ్ధిదారుడి వాటా కింద ప్రభుత్వానికి రూ. 43,750 చెల్లించారు. గతంలో తమకు గొర్రెలు ఇవ్వకుంటే కనీసం తాము చెల్లించిన డీడీలు తమకు అందజేయాలని పలుమార్లు గొల్ల, కురుమలు రోడ్డెక్కగా గొర్రెలకు బదులుగా డబ్బులు ఇస్తామని మునుగోడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలనీ అయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల స్టైంట్‌లో బాగంగా ఇప్పుడు గొర్రెల పంపిణీ ప్రారంభిస్తున్నారని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్?పార్టీ గొల్ల, కురుమల ఓట్ల కోసమే గొర్రెల పంపిణీ అనే నాటకానికి తెర లేపిందన్న ఆయన ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గొర్రెలకు బదులుగా డబ్బులు ఇవ్వాలని వాటితో ఎవరికీ వారు నాణ్యమైన గొర్రెలను కొనుగోలు చేసుకుంటారని అభిప్రాయపడ్డారు. అధికారులు కమిషన్ ల కక్కుర్తి తో తమకు నచ్చిన చోట గొర్రెలు తెస్తామంటూ దళారీ వ్యవస్థను నడుపుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.



# బహిరంగ సభ జయప్రదం చేయాలి

- సభకు సింగరేణి కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలి
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

సీపీఐ బహిరంగ సభ జయప్రదం చేయాలని, సభకు సింగరేణి కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య పిలుపునిచ్చారు. జి.కె.ఓ.సి, పి.వి.కె. 5 ఇంక్లైన్‌లలో కార్మికులను కలసి ఆదివారం రోజు ప్రకాశం స్టేడియం, కొత్తగూడెంలో జరుగు సిపిఐ బహిరంగ సభకు సింగరేణి కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యావత్ కార్మికులను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య కోరారు. సింగరేణి కార్మికుల డిమాండ్లు అనగా స్వంత ఇంటి పథకం, కార్మికులు నివశిస్తున్న క్వార్టర్లను వారికే స్వంతం చేయాలని లేదా 250చ.గ. ఇండ్ల స్తలాలను కేటాయించి ఇంటి నిర్మానానికి నిధులు మంజూరు చేయాలని, తక్కువ పెన్షన్ పొందుతున్న కార్మికులకు ఆసరా పెన్షన్ మంజూరు చేసి వారిని ఆదుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి పని భద్రత కల్పించాలని, హై పవర్ కమిటీ వేతనాలను కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై పోరాటం చేస్తున్న సిపిఐ, యూనియన్‌లను బలపరచాలని శేషయ్య విజ్ఞప్తి చేశారు. తదనంతరం సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ పోస్టర్లను పై బావులవద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి జి.వీరస్వామీ, గట్టయ్య, ఎస్. నాగేశ్వర్ రావు, కుమారకృష్ణ, గుమ్మడి వీరయ్య, బండారు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

గత నెల రోజులుగా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని కొత్తగూడెం ఏరియా అడిషనల్ జనరల్ మేనేజర్ పర్సనల్ సమ్యూల్ సుధాకర్, తెలంగాణ బొగ్గు కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ పొందిన ఔత్సాహిక క్రీడాకారులకు టీ షర్ట్స్ షార్ట్స్ అందజేసినారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం ఒక నెల రోజులపాటు బాలబాలికలకు క్రీడాంశాల మీద శిక్షణ శిబిరం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరిపక్వతకు, ఎదుగుదలకు జీవితంలో సాధించాలనే పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబరిచి ప్రతి ఒక్కరిలో గెలుపొందాలని పోటీ తత్వం, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీఅజయ్ కుమార్స్పో ర్ట్స్ కోఆర్డినేటర్ రాజశేఖర్, ఆర్గనైజర్ వినయ్, తెరాసా రాజు భరత్, పి శ్రీనివాస్, శిక్షకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చెప్పేవన్నీ మాయమాటలే..

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

ఎన్నికల సమయంలో ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చాక వాటిని తొక్కి పెట్టడంలో సీఎం కేసీఆర్ దిట్ట అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.తెలంగాణలో సంక్షేమ సంబరం పేరుతో జరుగుతున్న నాటకాలను ఎండగడుతూ శుక్రవారం ఆయన బీఎస్పీ మహిళా కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2018వ సంవత్సరం ముందు కెసిఆర్ కిట్టు పేరుతో ఒక పథకాన్ని ప్రవేశపెట్టారని ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు నగదు ఇస్తామని ప్రకటించారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో కొన్ని వేల మందికి ఈ పథకం తాలూకు డబ్బులు రావాలని ఎంతోమంది చంటి పిల్లల తల్లులు కేసీఆర్ మాటలు నమ్మి మోసపోయారని అన్నారు.అదేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా కెసిఆర్ కిట్లు కొన్ని లక్షల మందికి ఇవ్వాల్సి ఉందని ఇక ఇస్తారనే ఆశ కూడా వారిలో సన్నగిల్లిందని అన్నారు.ఇదిలా ఉంటే మళ్లీ కొత్తగా న్యూట్రిషన్ కిట్లు అందజేస్తామని కొత్త నాటకానికి తెర లేపారని, ఇది కూడా రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆడుతున్న నాటకం తప్ప మరొకటి కాదని అన్నారు. సంక్షేమ సంబరాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వం తొలుత అంబేద్కర్ భవన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించిందని,ఆహ్వాన పత్రికలను కూడా ముద్రించి పంపిణీ చేశారని అన్నారు. ప్రజలందరూ అంబేద్కర్ పవన్ కు విచ్చేసారని తీరా చూస్తే ఉన్నఫలంగా కమ్మ సేవా సత్రానికి మార్చారని అన్నారు.కెసిఆర్ సీఎం అయిన ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలకు బడ్జెట్లో ఎన్ని కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారో...? ఎంత ఖర్చు చేశారో...? శ్వేత పత్రం



విడుదల చేయాలని డిమాండ్ చేశారు.2016వ సంవత్సరంలో గురుకుల పాఠశాలలకు భవనాలు నిర్మించాలని,స్థలాలు సేకరించాలని నిర్ణయించారని అయితే కేసీఆర్ అనుయాయులకు, తాబేదారులకు గురుకుల పాఠశాలల నిర్మాణ కాంట్రాక్టు రాలేదని అక్కసుతో వాటిని నిలిపివేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు.ఈ ఒక్క కారణం వల్లే గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులను ఖర్చు చేస్తున్నాడని ఆరోపించారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి సంక్షేమానికి ఖర్చు చేయాల్సి ఉండగా వాటిని పక్కదారి పట్టిస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అన్నారు. అదేవిధంగా దళిత బంధు అనే కొత్త పథకానికి తెరలేపి దళితులను మభ్యపెడుతున్నా డని ఆరోపించారు. మొదటి విడత దళిత బంధు పథకంలో స్థానిక ఎమ్మెల్యే 30 శాతం కమీషన్లు తీసుకున్నాడని సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించాడని, అయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గానికి రెండు వేల మందికి దళిత బందు ఇస్తామని చెప్పి కేవలం 100 మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండో విడతలో కూడా ఇస్తామని చెప్పి ముఖం చాటేసారని ఆరోపించారు. కేవలం ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని మాత్రమే ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు ప్రవేశపె డతాడు తప్ప నిజంగా వారిని ఆదుకునే ఉద్దేశం ఏ మాత్రం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ఎన్నికల సమయంలో సైతం గిరిజన బందును తీసుకొని వస్తా అని హామీ ఇచ్చి దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు.ఎన్నికల సమయం వస్తే సీఎం కేసీఆర్ కు గతంలో తాను ఇచ్చిన హామీలు,వాటిని అమలు చేసిన విధానాలు చెప్పడం చేతకాదని అన్నారు.రెండు పర్యాయాలు ఇదేవిధంగా తెలంగాణ సమాజాన్ని మోసం చేశాడని మూడో సారి కూడా ఈ విధంగా మోసం చేయడానికి చూస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిష్మా,ఇస్లావత్ కల్యాణి, బానోత్ భూమిక,సందేల నిర్మల తదితరులు పాల్గొన్నారు








## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంఘీభావం

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా నలగొండ జిల్లా దేవరకొండలో దళిత ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. సంఘీభావం తెలియజేసిన వారిలో ఆదివాసి దళిత గిరిజన సంఘాల నాయకులు,కుసపటి శ్రీనివాస్ మాదిగ, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వాసం రామకృష్ణ దొర, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు శంకర్ నాయక్, ఆదివాసి మహిళా సంఘం నాయకురాలు దుర్గ, జేబీ శౌరి, తదితరులు ఉన్నారు.





## జేవిఆర్ఓసి సందర్శించిన రజాక్

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

జేవిఆర్ఓసికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ వచ్చినారు. జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటాచారితో జేవిఆర్ ఓసి ఉద్యోగుల పీవీ నరసింహారావు కాలనీ సమస్యలైన రోడ్లు డ్రైనేజీలు, ఎస్టీపి మొదలగు వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. జికే ఓసి నుండి వచ్చిన ఉద్యోగులకు ప్లడేలు పెంచాలని ఈపిసిసిఎస్పి నందు రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. వీటిపై పిఓ వెంకటాచారి సానుకూలంగా స్పందించి వీలైన తత్వంలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేట్ నుండి జేవిఆర్ఓసికి బదిలీపై వచ్చిన ఉద్యోగులకు కార్పొరేట్ సిఆర్ క్లబ్ మెంబర్స్ ఉన్నవారికి గిఫ్టులు అందజేసినారు. జేవిఆర్ఓసిలో పనిచేస్తున్న ఉద్యోగులకు వాటర్ క్యాన్స్ కూడా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ టిబిజిఏస్ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి , జేవిఆర్ ఓసి టిబిజికేఎస్ ఇన్చార్జి పిట్ కార్యదర్శి లు ఉపేంద్ర చారి, క్రాంతి కుమార్, సెంట్రల్ కౌన్సిల్ నెంబర్ రమేష్ బాబు, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శిమాధవరెడ్డి, కిష్టారం పిట్ సెక్రెటరీ మురళి, కొత్తగూడెం కార్పొరేట్ నాయకులు మోర రమేష్, జెవి మోహన్, జేవీఆర్ఓసి నుండి కూన వెంకటేశ్వర్లు, యూసుఫ్, రఫీ, భరత్ శ్రీని వాస్, గుమ్మడి, అమ్రోస్, కోటి, సందీప్ ,నరేందర్, రత్నాకర్ బాబు, ఏవి రావు ,మజీద్, చంద్రశేఖర్, కంచ శ్రీనివాస్ ,దయాకర్, శ్రీనివాస్ చారి, వస్తాది రామ చంద్ర, కె.వి రావు, బాలాజీ మొదలవారి పాల్గొన్నారు మొదలగు వారు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా 123వ వర్ధంతి

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

ఆదివాసీ స్వాభిమాన పోరాట యోధుడు,జననాయక్‌గా కీర్తించబడుతోన్న బిర్సా ముండా వర్ధంతి తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ.. ఆదివాసీ స్వాభిమాన పోరాట యోధుడు,జననాయక్‌గా కీర్తించబడుతోన్న బిర్సా ముండా జార్ఖండ్‌లోని ఖుంతీ జిల్లా, ఉలిహతు గ్రామంలో 1875 వ సం.రంలో నవంబర్ 15వ తేదీన జన్మించారు. ఇతను ముండా అనే జాతికి చెందిన వ్యక్తి. ముండా ప్రజలు భారతదేశానికి చెందినవారు. వారు మాతృభాష ముండారి. ఇది ఆస్ట్రోయాసియాటికు భాషా కుంబాలకు చెందిన ముండా ఉప సమూహానికి చెందినది. ముండా తూర్పు భారతదేశంలోని ఉత్తర ప్రాంతాలలో జార్ఖండు, ఒరిస్సా, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో కేంద్రీకృతమై ఉంది. ముండా బీహారు, ఛత్తీసుగఢు అరుణాచల ప్రదేశ్ ప్రక్కనే ఉన్న ప్రాంతాలతో పాటు బంగ్లాదేశులోని కొన్ని ప్రాంతాలలో కూడా నివసిస్తున్నారు. ఈ సమూహం భారతదేశపు అతిపెద్ద షెడ్యూల్డు తెగలలో ఒకటి అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, ఆదివాసీ వీరుడిగా, జానపద నాయకుడిగా బిర్సా ముండా కొనియాడబడుతున్నారు. బిర్సా తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మి హాటులు. మన దేశంలో బత్తాయి గాళ్ళు అరకొర చదువులు చదివి ఒకటే పనిగా ఉన్మాదులుగా మారి అన్యమతం అంటూ హిందూమతం ముసుగులో ప్రతి ఒక్కరి చరిత్రను వక్రీకరణ చేసి సోషల్ మీడియాలో పోస్టులు తమ మతానికి అనుకూలంగా స్వార్థ ప్రయోజనాలతో అసలు చరిత్రను మార్చేసి ద్వేషాన్ని రంగరించి పోస్టులు పెడుతున్నారని, బిర్సా ముండాను కూడా వదలలేదన్నారు.

బిర్సా ముండా ఒక ఆదివాసీ ఆనాడు ఆదివాసీలకు చదువు ఎక్కడ ఉంది? హిందూమతం ఆదివాసీలకు చదువు ఎక్కడ చెప్పింది? శూద్రులకే చదువు చెప్పని హిందూమతం ఆదివాసీలకు చదువు ఎలా చెబుతోంది. వలస పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కులు సాధనకు , ఆత్మ గౌరవ



పోరాటం నడిపారు. ప్రపంచ విజ్ఞానాన్ని అర్థం చేసుకుని ,దోపిడీ గురించి పసిగట్టాడు.దీంతో బ్రిటిష్ పెత్తందారీ పాలనను ఎదిరించాడు.జనంలో చైతన్యం నింపాడు.లి లిజార?ండ్ లోని ఉలిహతులో (అప్పటి బెంగాల్ ప్రెసిడెన్సీ భాగంలో) ముండా ఛోటోనాగ్పూర్ పీఠభూమి ప్రాంతానికి చెందిన ముండా తెగకు చెందినవాడు. క్రైస్తవ మిషనరీల చుట్టూ తన చిన్ననాటిని గడిపేశాడు, దీని ప్రధాన లక్ష్యం ఏమిటంటే వీలైనన్ని గిరిజన ప్రజలను క్రైస్తవులుగా మార్చడం. ముండా మిషనరీ పాఠశాలకు వెళ్లారు, 1886 మరియు 1890 మధ్యకాలంలో ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సర్దార్ల ఆందోళనకు దగ్గరగా ఉండే ఝార?ండ్ లోని చైబాబాలో సమయాన్ని గడిపాడు.

బిర్సా ముండా కేవలం ఒకే దేవుడు మాత్రమే ఆరాధించే బిర్సాయిట్ అనే కొత్త మతం సృష్టించేందుకు వెళ్లాడు. గిరిజన సమాజంలో బిర్సాకు పెరుగుతున్న ప్రభావం వలన, బిర్సాయిట్ త్వరలోనే ముండస్ మరియు ఓరాన్స్ ల మధ్య ప్రజాదరణ పొందిన మతంగా మారింది. 'ధర్తి అబ్బ' లేదా భూమి యొక్క తండ్రి అనే మారు పేరుతో ముండా తన అనుచరులను వారి గిరిజనుల మూలాలకు తిరిగి వచ్చి వారి సాంప్రదాయాలను పాటించమని ప్రోత్సహించి ఆదివాసీలకు భగవాన్ బిర్సా ముండా అయ్యాడులి లిఅతని మతం ద్వారా, ముండా కూడా ఒక బలమైన బ్రిటిష్ వ్యతిరేక భావాన్ని బోధించాడు మరియు బ్రిటిష్ పాలకులపై దాడి చేయడానికి గెరిల్లా సైన్యాలను ఏర్పాటు చేసేందుకు వేలాది మంది గిరిజన జానపద దళాలను సమీకరించాడు. 1890 ఆఖరి భాగంలో ముండా బ్రిటీష్ ఆదివాసీ అటవీ భూమిలో ప్రవేశపెట్టిన భూస్వామ్య వ్యవస్థను రద్దు చేయటానికి ముందుకు వచ్చారు.

ఈ వ్యవస్థలో బ్రిటిషువారు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారిని గిరిజన భూములపై ఎక్కించుకుని పని చేయాలని ఆహ్వానించగా, వారు వచ్చిన లాభాలన్నీ జేబులో వేసుకున్నారు. అందువలన భూభాగానికి మూల యజమానులైన వివిధ తెగలు ఈ ప్రాంతంలో తల్లడిల్లుతున్న భూసారం, ఎలాంటి జీవనోపాధినైనా వదిలి వెళ్లారు.లి లి1900 మార్చిలో బ్రిటిష్ వారితో పాటు తన గెరిల్లా సైన్యంతో యుద్ధం చేసే సమయంలో ముండా, చక్రదర్పూర్లోని జంకోపాయ్ అడవిలో అరెస్టయ్యాడు. మరణించిన, ముండా యొక్క వారసత్వం ఇప్పటికీ ముఖ్యంగా బీహార్, జార?ండ్ లో నివసిస్తుంది మరియు కర్ణాటక మరియు ఒడిషా ప్రాంతాల్లో కొన్ని భాగాలు ఇక్కడ ఉన్నాయి.నిండా 25 సంవత్సరాలు కూడా పూర్తవకుండానే ఆదివాసీలను సమీకరించి తమ హక్కులు కోసం గొంతెత్తి పోరాటం సాగించి ఆదివాసీ రాజ్యం కోసం కలగన్న బిర్సా ముండా చిత్రపటాన్ని భారత పార్లమెంటులో పెట్టడం గొప్ప విషయం. జార్ఖండ్ విమానాశ్రయానికి బిర్సా ముండా ఎయిర్ పోర్ట్ అని నామకరణం చేశారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు కొరెం కృష్ణ, లక్ష్మిదేవిపల్లి మండల అ్యక్షులు వర్సా నరసింహారావు, కుర్సం లక్ష్మి నర్స్, కవులురి వినోద్, కారం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- కులవృత్తులకు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకోండి
- బీసీ కులవృత్తులకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కుల వృత్తుల, చేతి వృత్తిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువైన చెక్కులు పంపిణీ
- పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**శామ్, జూన్09(కెరటం ప్రతినిధి)**

కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఇస్తోందని, కులవృత్తులకు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకోవాలని, బీసీ కులవృత్తులకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సంక్షేమ సంబరాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని కులవృత్తులు చేతివృత్తుల వారికి





బ్యాంకు లింకేజీ లేకుండా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలన్న సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా మొదటి విడతలో భాగంగా పలువురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను వారి చేతుల మీదుగా పంపిణీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులవృత్తులను సీఎం కేసీఆర్ గారి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదని అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. బీసీ కులాలకు చెందిన అన్ని కులవృత్తులు చేతివృత్తులు చేసుకునే వారికి కొత్తగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఒక లక్ష ఆర్థిక సహాయం వెనుకబడిన తరగతులు కులవృత్తులు చేతివృత్తుల అభ్యున్నతికి వర్తిస్తుందని కుటుంబాల్లో ఒకరికి మాత్రమే వస్తుంది అన్నారు. లబ్ధిదారుల వయసు 18 నుంచి 55 సంవత్సరాలు లోపు మాత్రం ఉండాలని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ గారు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో అమలు చేస్తున్నారని ఆయన అన్నారు, అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

